# CONCERNING CHURCH FELLOWSHIP

# (సంఘ సహవాసము గురించి)

REV. DAVID KOENIG
రెవ. డేవిడ్ కీని

## సంఘ సహవాస నిజ సిద్ధాంతము యొక్క పూర్తి వివరణ:-

1. పరిపూర్ణ సిద్ధాంత ఒప్పందమే సంఘ సహవాసము యొక్క నిజమైన లేఖన పునాది అని మేము నమ్ముచున్నాము, బోధించుచున్నాము మరియు ఒప్పుకొనుచున్నాము.

(1 కొరింథీ 1:10)

1Co 1:10 సహోదరులారా, మీరందరు ఏకభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక యేకమనస్సుతోను ఏకతాత్పర్యముతోను మీరు సన్నద్ధులైయుండవలెననియు, మన ప్రభువైన యేసుక్రీస్తుపేరట మిమ్మును వేడుకొనుచున్నాను. (§ 4-7)

2. ఇంకా తదుపరి మేము నమ్మునదేమనగా సంఘము బోధించునది మరియు అనుసరించవలసినది పరిశుద్ధ గ్రంథము మూల సిద్ధాంతమునకు లోబడియుండవలెను.

(1పేతురు 4:11)

1Pe 4:11 ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను; ఒకడు ఉపచారము చేసినయెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తుద్వారా మహిమపరచబడును. యుగ యుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక, ఆమేన్. (§ 8-9)

3. ఇంకా తదుపరి మేము నమ్మునదేమనగా దేవుని వాక్యము (పాత మరియు క్రొత్త నిబంధనలు) ఖండింపవీలులేనిది, పారదర్శకమైనది, మరియు మర్మయుక్తమైనది.

(2 తిమోథీ 3:16)

2Ti 3:16 దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది.

(యోహాను 10:35)

Joh 10:35 లేఖనము నిరర్థకము కానేరదు గదా;

(కీర్తనలు 119:105)

Psa 119:105 నీవాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది. (§ 10-13 )

4. ఇంకా మేము నమ్మునదేమనగా లేఖన సిద్ధాంత విరుద్ధమైన ప్రతిదానిని దేవుడు వాక్యము ద్వారా ఖండించియున్నాడు.

(యిర్మీయా 23:31)

Jer 23:31 స్వేచ్ఛగా నాలుకల నాడించుకొనుచు దేవోక్తులను ప్రకటించు ప్రవక్తలకు నేను విరోధిని, ఇదే యెహోవా వాక్కు.

(గలతీ 1:9)

Gal 1:9 మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము; మీరు అంగీకరించిన సువార్తగాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించినయెడల వాడు శాపగ్రస్తుడవును గాక. (§14-15)

5. దేవుని వాక్య ఉపదేశములను తప్పుగా బోధించువారితో సంఘము సహవాసము చేయుట నిషేధమని మేము నమ్మి బోధించుచున్నాము.

(రోమా 16:17 ఎ)

Rom 16:17 సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను ఆటంకములను కలుగజేయు వారిని కనిపెట్టియుండుడని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. వారిలోనుండి తొలగిపోవుడి. (§ 16-41)

6. దేవుని వాక్య ఉపదేశములను తప్పుగా బోధించువారితో సంఘము సర్దుబాట్లు చేయుట నిషేధమని మేము నమ్మి బోధించుచున్నాము.

(రోమా 16:17 బి) (Rom. 16:17b). (§ 42-45)

7. మేము ఇంకా నమ్మి బోధించునదేమనగా సంఘములో ఎవరైనా ఒక వ్యక్తిగాని మరియు ఒక సమూహముగాని తప్పుడు సిద్ధాంతములు చెప్పుచు మరియు వాటిని అనుసరించుచు తోటి సంఘస్తులను తమ సిద్ధాంతములతో అయోమయమునకు గురిచేయుచు సంఘములో విభేధములను కలుగచేయుచున్నయెడల వారితో ఏర్పడిన సహవాసమును వెంటనే వెలి వేయవలెను.

(రోమా 16:17-18)

Rom 16:17 సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను ఆటంకములను కలుగజేయు వారిని కనిపెట్టియుండుడని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. వారిలోనుండి తొలగిపోవుడి.

Rom 16:18 అట్టివారు మన ప్రభువైన క్రీస్తుకు కాక తమ కడుపుకే దాసులు, వారు ఇంపైన మాటలవలనను ఇచ్చకముల వలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు. (§ 46-48)

**<u>తప్పుడు సిద్ధాంతము తిరస్కరించుట:-</u>**

1. లేఖనముయొక్క విశేష ఆజ్ఞలకు పరిమితులు విధించి వాక్య అధికారముల తగ్గించు తప్పుడు సంఘములను మరియు బోధకులను మేము తిరస్కరిస్తూ వారిని ఖండిస్తున్నాము. (§ 49)

ఎ. క్రైస్తవేతర సంఘ సమూహములకు మాత్రమే ఇది వర్తిస్తుంది అను బోధను మేము పూర్తిగా తిరస్కరించుచున్నాము. (§ 50)

బి. క్రీస్తు విమోచనా కార్యమును నమ్మని వారికి మాత్రమే ఇది వర్తిస్తుంది అను బోధను మేము తిరస్కరించుచున్నాము. (§ 51)

సి. లేఖన ప్రాథమిక సిద్ధాంతములను మీరు వారికి మాత్రమే ఇది వర్తిస్తుందను బోధను మేము తిరస్కరించుచున్నాము. (§ 58-60)

డి. పైతప్పును జరిగించువారు మరియు వారి అనుచరులు మన వివరణను వారు విన్నంతవరకు ఉపేక్షించి, ఇక వినజాలని స్థితికి వచ్చునప్పుడు అప్పుడు వారిని సహవాసములోనుండి తొలగించవలచ్చు అనుదానిని మేము పూర్తిగా తిరస్కరిస్తున్నాము. అంతేకాకుండా, వారు భవిష్యత్తులో ఎప్పటికైనా మన మాట విని వారు తమ తప్పులను సరిచేసుకుంటారు అను ఉద్దేశ్యముతో వారిని మన సహవాసములో ఉండనిచ్చుట అనుదానిని కూడా మేము పూర్తిగా తిరస్కరిసున్నాము. (§ 61-72)

ఇ. బోధించే సంఘము తప్పు చేయువారిని ఎప్పుడైనా ఖండించే సంఘముగా ఉన్నా, వారు చేస్తున్న తప్పుడు బోధ యొక్క తీవ్రతను బట్టి వారిని తొలగించుట అనునది ఆధారపడిఉంటుంది అనుదానిని కూడా మేము

పూర్తిగా తిరస్కరిస్తున్నాము. (§ 73)

2. తప్పుడు బోధలను బోధించు సంఘాలు మరియు బోధకులనుండి వేరగుటకు ఇవ్వబడిన దైవ నియమాల తీవ్రతను తగ్గించుచున్న అన్ని రకముల పరిమితులను మేము పూర్తిగా ఖండిస్తున్నాము మరియు దానిని తిరస్కరిస్తున్నాము.

ఎ. తప్పుడు బోధకుల మరియు సంఘాల యొక్క తప్పుడు బోధలను మనము నమ్మకపోయినా వారితో కలసి ఆరాధనలో పాల్గొనవచ్చు అను దానిని మేము పూర్తిగా తిరస్కరిస్తున్నాము. (§ 75-77)

బి. తప్పుడు బోధకుల మరియు సంఘాలతో కలసి చేయు ప్రార్థనా సహవాసములు నిషేధింపబడినా అప్పుడప్పుడు వారితో కలసి చేయు ఉమ్మడి ప్రార్థనలలో పాల్గొనవచ్చు అనుదానిని మేము తిరస్కరిస్తున్నాము. కారణం వారితో కలసి చేయు ఉమ్మడి ప్రార్థనలు దేవునికి బహు దు:ఖకరముగా ఉండును. (§ 78-80)

సి. తప్పుడు బోధకుల మరియు సంఘాల యొక్క తప్పుడు బోధలలో మనము కలిసిపోనంతవరకు మనము వారితో సహవాసము చేయవచ్చు అనగా వారి తప్పులతో కాక వారితో మనము సహవాసము చేయవచ్చు అను దానిని మేము పూర్తిగా తిరస్కరించుచున్నాము. (§ 82)

డి. తప్పుడు బోధకుల మరియు సంఘాల యొక్క తప్పుడు బోధలు మన అంతర్యాలలో అనగా మన హృదయాలను బాధించనంతవరకు వారితో మనము బహిరంగంగా సహవాసము చేయవచ్చు అనుదానిని మేము పూర్తిగా తిరస్కరించుచున్నాము. (§ 83-84)

ఇ. తప్పుడు బోధకులు మరియు సంఘాలు అధికార పూర్వకముగా వారితో సహవాసము చేయమని నిర్దేశించినప్పుడు మాత్రమే మనము వారితో సహవాసము చేయుట ఆపివేయాలి అను దానిని కూడా మేము పూర్తిగా తిరస్కరిస్తున్నాము. (§ 85-88)

ఎఫ్. చివరగా తప్పుడు బోధకుల మరియు సంఘాల యొక్క తప్పుడు బోధలతో నిమిత్తములేకుండా "బహిరంగంగా ఒకరికొకరు సహకరించుకుందాం" అను వారి వేడుకోలును బట్టి మరియు అది వారితో కలసి సంఘపరిచర్య చేయుటకు అధికారమిచ్చుచున్నది కాబట్టి వారితో సహవాసము చేయాలి అనుదానిని కూడా మేము పూర్తిగా తిరస్కరించుచున్నాము. (§ 81)